# "నేను స్త్రీని"

—శ్రీశా

రా ఎట్ లాతలపుల్ని తోసుకుంటూ లోపలికి దూకుడుగా వచ్చిన రమని చూసి ఆశ్చర్యపోయాడు రవి రాస్తున్న పేపర్స్‌ని ఓ పక్కకు పెడతూ రారో రమా అని చెపుతుండంగానే అతని మాటేం లెక్కచేయనట్లు పత్రికను బల్లమీదకి విసురుగా విసిరి అతన్ని మింగేసేట్టు చూస్తోంది

అసలు మీరు రచయితలేనా? ఏమిటి మీ వుద్దేశ్యం? మీరు స్త్రీని ఏమని అర్థం చేసుకొంటున్నారు? మీ దృష్టిలో స్త్రీ అంటే ఎవరు? ఆమె స్థానం ఏది! మీరు సమాజాన్ని వాస్తవదృష్టితో చూళ్ళేకపోతున్నారు సంఘాన్ని మీరు అర్థం చేసికోలేరు.

స్త్రీ అంటే మీ విలాసాలకు వాడుకునే ఆటవస్తువు కాదు మీకు అడుగడుగునా మడుగులొత్తుతూ, చెప్పుకింది తేలులా వ్యక్తిత్వంలేని జీవితాన్ని గడిపే బానిసకాదు.

స్త్రీ అనేది మనిషిఅభిమానం, వ్యక్తిత్వం వున్న మీలాంటిమనిషి స్త్రీ అంటే మీదృష్టిలో పురుషుని అవసరాలు తీర్చే యంత్రం అంతేకదూ?...ఆడది అనంగానే ఏమన్నా సరే నోరు మెదపకుండా అణిగి మణిగి వుండాలనా మీ అభిప్రాయం? మిమ్మల్నేం చేసినా పాపం లేదు.

యిలాంటి (పాడు) కథ రాయడంలో ఏమిటి మీ వుద్దేశ్యం? స్త్రీని యింకా అథఃపాతాళానికి అణగతొక్కాలనేగా? ఆడదానికి పవిత్రమైన స్వేచ్ఛలేకుండా చేద్దామనేగా? ఏం?...

ఆడదానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అక్కర్లేదా? కనీసం వుండాలని స్త్రీ కోరుకుంటుంది అనైనా మీకు తోచలేదా? చెప్పండి! ఏమిటి మీ అభిప్రాయం? నాకు తెల్సు యింతనిలేసి అడిగితే మీరేం చెప్పలేరని యిక మీదట యిలాంటి చచ్చు కథలు రాయకండి. హెచ్చరించింది

ఆవిడ మాటల్లోనే కాదు ముఖంలో, కళ్ళల్లో ఆమె నుంచొన్న తీరులో ఆవేశం, కోసన కొట్టొచ్చినట్టు కన్పడుతోంది అసలే ఎఱ్ఱగా గులాబిలా వుండే ఆమె ముఖం కోపంతో మరింత కందిపోయి ఎఱ్ఱబారింది. ఆమెకెందుకింత కోపం వొచ్చిందో రవి కంతుబట్టలేదు

అందుకే మీ మగ జాతంటే నాకసహ్యం. బలవంతులంమని యిష్టంవొచ్చినట్టు నీతి నియమాల్నొదిలేసి సంచరిస్తూ, తమ స్వార్థానికి ఆడవాళ్ళని బలిచేసే మగాళ్ళంటే నాకు అంతులేని ద్వేషం! ఆడదనే సరికి అంతటి చులకన భావం, ఎందుకు, ఎలా కల్గుతుందో అర్థంకాదు మీలాంటి పురుషుల అన్యాయుల కారణంగానే అబలలు కొంతమంది ఆత్మహత్యలు చేసుకొంటున్నారు చేసికోవాల్సి వస్తున్నదను దానికితోడు మీవంటి రచయితలు ఈ విషయంపైం ఎలాంటి పరిష్కారమార్గాన్ని చూపించక పోగా స్త్రీని, ఏమిచేతగాని, చేయలేని చచ్చుదద్దమ్మగా చిత్రీకరిస్తూ పరోక్షంగా స్త్రీలకు పిరికిని నూరిపోసే మీరు స్త్రీ అబల శాంత స్వరూపిణి, అన్నింటి ఓర్పుతో భరించి సహించగల్గేదే ఆడదని యింకా ఏంహావో చెప్పి ఆడదాన్ని మోసపుచ్చుతూతోము చెత్తుతూ, వార్ని సమాజంలో పైకి రానివ్వకుండా, రకరకాలయిన అభాండాలను పుంఖానుపుంఖాలుగా వేస్తున్నారు.

అంతేకాదు పురుషులుచేసే ఘోరకచర్యల్ని కొందరుచేసే అనేక రకాల మోసాలను వేలెత్తి చూడరెదుకల్ల మగాళ్ళను వారిపనుల్ని సమర్థిస్తూ స్త్రీను అప్పలమ్మల్లా పనికిరానివారిలా కల్పన చేస్తారెందుకు మీరుచేసేదినాకేం నచ్చలేదు మీ దృష్టిలో పురుషులు చాలా మంచివారని, వాళ్ళు ఎలాంటి పన్లు చేయడానికి పుట్టుకతోనే లైసెన్స్ తీసుకున్నారవికి, ఆడవాళ్ళకే వర్తించే నీతి పాఠాలు నియమాలు బంధనలు హద్దులు మగవారికి వర్తించవని, వర్తించరాదనా మీ అభిప్రాయ? రచయితలైన మీకూడా యింతపక్షపాతం పనికిరాదు సుమండీ!...అంటూ పురుష జాతి మీద ఏకబిగిని గుక్కతిప్పుకోకుండా దండయాత్రచేయడం మొదలెట్టింది రమ.

రమా!...ఒంటరిగా వున్న నామీద యిలా హఠాత్తుగా దండయాత్ర సాగించడం ఏమంత న్యాయం చెప్పు? కొంచెం శాంతించు ఆవుగ్రరూప శాంతానికి చాలించు నాకు భయంవేస్తోంది నవ్వుతూ అన్నాడు రవి ఆమెను శాంతపర్చే ధోరణిలో.

రమ పాములా బుసలు కొడతోంది రవి చెల్లెలి రజనిని కేకేశాడు

రమని చూసిన రజని ఆశ్చర్యపోయింది యింత ఎండలోపడి ఎందుకు వచ్చినట్లని వెంటనే పరిస్థితిని అర్థంచేసుకొంది రజని యిదివరకు యిలాంటిస్థితిలో రమని చాలాసార్లు చూసింది. అందుకే వెంటనే వెళ్ళి ఓ గ్లాసెడు చల్లని మంచి నీళ్ళు తెచ్చించ్చింది

(తరువాయి 16 పుట)

# "నేను స్త్రీని"

[ 8వ పుట నుండి ]

రమా! నువ్వెప్పుడొచ్చినా యిలా నా మీద అనుకోకుండానే దండెత్తుతూంటావ్ యిక నుండి నాకు ముందుగానే నోటీస్ యిస్తూంటే, అన్నీ సిద్ధం చేసికొని జాగ్రత్త పడ్తుంటాను మళ్ళీ ఏవొచ్చి పడ్డది ముందా నీళ్ళు తాగి కొంచెం చల్లబడు.

రమ గబగబా మంచి నీళ్ళు తాగేసి గ్లాసును బల్లమీద పెట్టింది

చాల యింకో గ్లాసెడు మంచినీళ్ళు తెప్పించనా?

చాలు అంది రమ మితంగా కర్చీలో కూర్చొంటూ.

రజని! ఆ చేత్తోనే ఓ రెండు కప్పుల వేడి వేడి కాఫీ పట్రా!

ఆలాగే అంటూ వెళ్ళి పోయింది రజని

యిప్పుడు చెప్పు... ఈ దండయాత్రకి అర్థమేమిటి?

మీకంతా హాస్యరగా వుంటుంది. మా కంఠశోషేగానీ ఏమీ లాభంలేదు అంటే?

ఏం చెప్పమంటారు?... ఏప్పటికైనా మీ మగాళ్ళు స్త్రీని, ఆమె కష్టాల్ని అర్థం చేసికొంటారా అని నా అనుమానం స్త్రీని అర్థంచేసికొనందుకు ప్రయత్నించని మీ మగాళ్ళు ఎప్పటికి మారతారు? స్త్రీని కేవలం ఒకే కోణంలోంచి చూసే మీ నుంచే మేమేం ఆశించగలం? మీ మీద ఏమాశలు పెట్టుకోగలం?

మగాళ్ళ మీద మిమ్మెవ్వరు ఆశలు పెట్టుకోమన్నారు!... మీరంతా మగాడికి తల వంచని వీర నారీమణులా వ్యంగంగా అన్నాడు రవి

చూడు రమా? నీ రాతతో హడలి చచ్చాననుకో

నిజంగానా? ఆడాళ్ళ అరుపులకే భయపడితే స్త్రీల స్థితి ఈ నాడింత నీచంగా వుండేది కాదు అది లేదు కాబట్టే మీరు విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నారు

అధోగతి అంటే? నాకర్థంకాలేదు యిప్పుడు మీ స్త్రీలు అంతటి నీచమైన జీవితాన్ని గడుపుతున్నారని హీనంగా బతుకుతున్నారని నేననుకోను

అవును ఎలా అనుకొంటారు? నిజ జీవితాల సంగతటుంచి, కనీసం మీరు రాసే కథల్లోనైనా స్త్రీలు స్వతంత్రంగా స్వేచ్ఛగా వ్యక్తిత్వాన్ని నిల్పుకొని మనిషిగా బ్రతుకుతూన్నారా? లేదే! బానిస బ్రతుకు బతుకుతున్నారు· తమ జీవితాల్ని నాశనం చేసికొంటున్నారు అవునా? అంతే కాదు. జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్నారు.

నా కథలకూ, మీ అధోగతికి సంబంధం ఏమిటి?

మీకు తెలీదా?... మీ కథలు ఆడవాళ్ళకుపకరించేవిగా వుండటంలేదు ఈ వారం మీ కథొకటి ప్రింటయింది ఏమిటా కథ చెప్పండి!

భార్య పట్ల అసంతృప్తితో, అయిష్టంతో ఒకతను వేరే అమ్మాయితో సంబంధాన్ని పెట్టుకొని భార్యని విపరీతంగా ద్వేషిస్తూ, భార్య మొహం చూడ్డం పూర్తిగా మానేశాడు. భర్త తిరస్కారాని భరించలేక ఆమె ఏమీ చేయలేక, అధైర్యంతో భర్తనుమార్చలేక పిరికిగా ఆత్మహత్య చేసుకొంది అలా చేసేముందు తన చావుకు ఎవరూ కారకులు కారని రాసిపెట్టి మరీ చచ్చిపోతుంది.

యిదేనా కథ? కథంటే యిలా గేనా వుండేది? దీన్ని మరోలా మలిచి రాసి వుంటే బావుండేది. అతనికి బుద్ధిలేక పోతే ఆ అమ్మాయికెట్లా బుద్ధిలేక పోయింది ఒక ఆడదాని జీవితంలో మరో ఆడది నిప్పులు చెరిగి దీనంటే ఆ అసమర్థత ఎవరిలో వుంది? .. మగాడిలో వుంది.

కథలో ఆమెను చాపకుండా వుండాల్సింది మరో విధంగా నిజాన్ని బయట పడేలా చేసి, అతను తన తప్పును తెల్సుకొని పశ్చాత్తాపపడేలా చేసినట్లైతే బాగా వుండేది కనీసం భార్య నోటంట ఆ నిజాన్ని చెప్పించి, నీతినొదిలేసిన భర్తను తగిన విధంగా శిక్షించాల్సింది· అప్పుడు మగాడు ఎక్కడ ఎప్పుడు తప్పటడుగు వేస్తున్నాడో, ఎలాంటి పరిసితులు అందుకు అనుకూలంగా వున్నాయో నల్గురికి తెల్సొచ్చేది· మగవాళ్ళు తమతప్పు లేమిటో గ్రహించేవారు. అలా కాకండా మీరు రాసినట్టుగా అయితే, ఈ మగాళ్ళు మరింత రెచ్చిపోయి ఆడదాన్ని యింకింత అధోగతికి యీడ్చే అవకాశం ఎంతయినా వుంది యిలా అయితే సంఘం, ఎప్పుడు, ఎలా కళ్ళు తెరుస్తుంది చెప్పండి? మీరు రాసిన కథ ద్వారా స్త్రీ ఏమీ చేతకాని, చేయలేని శుద్ధ చవటలా వుంది అని స్పష్టంగా తేలిపోతోంది మీ సృష్టిలో స్త్రీ అంత చులకనై పోయిందా?

అబ్బా రమా! కాసిని మంచి నీళ్ళు తాగు తావా. చాలా అలసి పోయావు

అక్కర్లేదు అదే ధోరణిలో అంది

రవి నవ్వుకున్నాడు

రమా! మరీ అంత వెర్రి ఆవేశం పనికిరాదు. ఎందుకంత ఆవేశపడ్తావు నిదానంగా కూర్చొని శాంతంగా ఆలోచించే అలవాటు నీకు లేనట్టుంది శాంతంగా నా మాటల్ని కూడా విను.

కథకు మీరు సమర్థించుకొంటారు. అంతేగా?

[సశేషం]

# "నేను స్త్రీని"

— శ్రీ శ్రా

[గత సంచిక తరువాయి]

అన్నయ్యా! యిది విన్నావా! అంటూ హడావుడిగా గదిలోకి వచ్చింది రవికేవో చెప్పాలని

రాస్తోన్న కథను పక్కకుపెట్టి ఏవిటన్నట్టు చూశాడు తలపైకెత్తి

మీరమ లేదూ! ఆమె స్త్రీ జనోద్ధరణ అంటూ కబుర్లు చెప్తూనే ఒ పెళ్ళైన వాణ్ణి మెల్లిగా వల్లో వేసుకొని సాటి అడదాని జీవితంలో నిప్పులు పోసింది. అతగాడి భార్య లబో దిబోమని మొత్తుకుంటోంది

ఏవిటి నువ్వనేది! రమ సంగతేనా నువ్వు చెప్పేది! ఆశ్చర్యపోతూ అడిగాడురవి.

ఆవును ఆమె గురించే ఆమెకాక పోతే యిలాంటిపన్లు యింకెవ్వరు చేస్తారు! విడాకులుకూడా యిప్పించబోతోంది.

నువ్వు పొరపాటు పడ్డావేమో రజనీ! రమ అలాంటిదికాదే.

అవునుమరి ఆమె మాటల్ని నమ్మి నువ్వూ మోసపోయావు ఆమెను అర్థం చేసుకోడంలో రచయితవై యుండి నువ్వు పొరపడ్డావు.

అం...యింతకూ అతనెవరు?

డాక్టర్ రావ్

అతనా!

ఒకప్పుడ ఆమె అతనూ కల్సిచదువుకొన్న రోజుల్లో ప్రేమించుకొన్నారట యిప్పుడు వీలు చిక్కింది పెళ్ళిచేసుకోబోతున్నారు మొత్తానికిగ్రంథకర్త్రి... ఈసడింపుగా అంది రజని.

స్త్రీల తరపున వకాల్తాపుచ్చుకొన్న లాయరులా హోరాహోరిగా పోట్లాడే రమేనా యీనాడు తోటిఆడదానికి అపకారం చేస్తోంది చదువుకున్న చదువూ సంస్కారం ఏగంగలో కల్సింది! పురుషుల మీదున్న ద్వేషం అంతా ఏమైంది? ప్రేమగామారిందా! ఎంతటి నెరజాణ కాందే ఒకరి జీవితాలల్లో నిప్పులు పోసేందుకు ప్రయత్నిస్తుంది.

చెల్లెలు రజని మాటలకు రవి వొళ్ళు గగుర్పడిచింది మనసంతా అలజడితో నిండిపోయింది

రమా! నువ్వేనా ఈపనే్జేసింది! ఎలా చేశావో స్త్రీలను నాశనం చేసేది పురుషులేనంటూ, మళ్ళీ ఆ పురుషుణ్ణి ఎందుకు నీసొంతం చేసికోవాలని తాపత్రయ పడ్తున్నావ్? యిన్నాళ్ళు యిలా ఏందుకు నాటకమాడావ్?

నిజం ఎంతో తెల్సుకుందా వని రవి మనసు ఆత్రుత పడసాగింది వెంటనే రమా వాళ్ళింటికెళ్ళాడు.

సోఫాలో కాఫీతాగుతూ ఏదోవీక్లీని తిరగేస్తూ కూర్చుంది రమ రవిని చూడగానే వూరకరారు మహాత్ములు అంది నవ్వుతూ.

అవును రమా! పనుండే వచ్చాను కూర్చుంటూ అన్నాడు రవి

రవి వొద్దంటున్నా కాఫీతెప్పించింది రమ ఏవిటి కబుర్లు చెప్పండి

అకబురూ ఈకబురూ చెప్పి అవిణ్ణి మెల్లిగా మాటల్లోకి దించాడు

రమా! ఒకమ్మాయి ఒక పెళ్లైన వాడితో సంబంధాన్ని పెట్టుకొని భార్యకు విడాకులిచ్చేందుకు ప్రయత్నిస్తోంది ఏం చేద్దాము టాప్

రమ మామూలు ధోరణిలో మండిపడ్డది

అతడు విడాకులెలా యిస్తాడో, ఈవిడెలా తీసుకుంటుందో నేమూస్తాను చూశారా రవీ! మగాళ్ళు మరీఎంతగా బరితెగించిపోతున్నార్! యిలాంటి మగాళ్ళని వూరికే వదలగూడదు అయినా యిదేం పోయేకాలం ఆ పెద్దమనిషికి విడాకులివ్వకుండా చూడాలి అవసరమయితే పెద్దమనుషుల్ని కల్సుకోందాం

చూడు రమా యిలాంటి వ్యవహారలల్లో పెద్దమనుషుల్ని ఏవరోన్నికల్సుకొని మాట్లాడేకంటే చదువుకొన్న అమ్మాయినే కల్సుకొని సమాధాన పరిస్తే ఏవచ్చా ప్రయోజనం వుంటుందేమో

యింతకూ ఎవరావిడా?

రమా! ఆమె ఎవరో కాదు నువ్వే పురుషుల్ని అమితంగా ద్వేషిస్తూ వస్తోన్నరమే...

స్టాపిట్! నాకింకేం చెప్పొద్దు ఏమీ చెప్పొద్దు అంది ఆర్ద్రమైన స్వరంతో

నాకంతా అర్థమైంది కానీ! నేను అసక్తురాల్ని నేనేమిచేయలేను నన్ను మన్నించండి అంటూ దోసిట్లో ముఖం దాచుకొంది.

రమా! నువ్వేనా యిలా అనేది? యిప్పుడు మరొక స్త్రీ జీవితంలో విషజ్వాలలు రేపేందుకు సిద్ధపడ్డావన్న మాట! అప్పట్లో అన్నికబుర్లు చెప్పినే మగాళ్ళంతా యింతేనూ స్త్రీ జాతిని పైకిరానివ్వకుండా అణకదొక్కతున్నారు.

(తరువాయి 16వ పేజీలో)

[ 9వ పుట నుండి ]

అంటూ పురపుల్ని దుయ్య బట్టని క్షణంలేదె అంతగా మగాళ్ళని ద్వేషించేదానికి ప్రేమించేహక్కు నీకెక్కడిది? యిప్పుడెందుకు ఒకరి సొంత మగాడికోసం అంతగా పరితపిస్తున్నావ్ నీదాకా వస్తేగాని తెల్చిరాలేగా మగవాడి మంచితనం నీసుఖంకోసం మరో ఆడదాన్ని బాధపెట్టి ఆమెజీవితంలోని వెలుగుల్ని రాకువులా మింగేసి చీకట్లని నింపేందుకు నీకుచేతులెలా వచ్చాయి? స్త్రీవైన నీమనసెట్లా వొప్పింది! చెప్పు రమా! స్త్రీల హక్కులు అధికారాలంటూ స్త్రీల తరపున వకాల్తా పుచ్చుకొన్న నువ్వేనా యింతటి నైజాన్యనికి పాల్పడ్డది? నాప్రశ్నలకు సరైన జవాబులు చెప్పు యిప్పుడు నిన్నేం చేయాలి?

రవి! మీరు నన్నేమి అడగొద్దు నన్నొంటరిగా వదిలివెళ్ళండి యిప్పుడు నేనేమి చెప్పలేను నన్నేమి అడక్కండి

ఆమె ఏడుపుచూసేసరికి రవికళ్ళు చెమ్మగిల్లినై ఎప్పుడు చురుకుగా ధైర్యంగా వుండే రమేనా ఈనాడు అబలలా ఏమిచేయలేని నిస్సహాయురాలిలా బేలలా కన్నీరు కార్చేది!...ఆశ్చర్యపోయాడు రవి.

రవి! స్త్రీహృదయాన్ని మీరుఅర్థం చేసికోలేదు రవి! నాకంతా తెల్సుకానీ ఏమిచేయలేను నన్నర్థం చేసికొందుకు ప్రయత్నించండి యిది ప్రేమహృదయం ప్రకృతి సహజమైన ప్రేమకు అతీతురాల్ని కాలేకపోయాను కాలేను ఒక ప్రేమహృదయాన్ని అర్థంచేసికునే శక్తి మీకుంటే...ఆమాత్రం నన్ను అర్థంచేసికోలేదా?...యింతకంటే నేనేం చెప్పలేను...వీలైతే నన్ను మర్చిపోండి.

అంతేనా?

బాధగా బరువుగా తలాడించింది రమ. రవి! నేను స్త్రీని...మామూలు స్త్రీని ప్రేమకు లొంగిన ఆడదాన్ని నన్నర్థం చేసికోలేదా? ముఖాన్నిచేతుల్లో దాచుకొంది. బరువెక్కిన హృదయంతో లేచి బరువుగా అడుగులు వేశాడు రవి

# కల్లోల ఆంధ్ర ఆర్తనాద విజ్ఞాపన

...నాగాభట్ల శ్రీరామమూర్తి

సీ॥ ప్రభువై యుండియు । ప్రజ్ఞ లేనట్టుల
ప్రాజ్ఞుల పరికింప । పన్నినావొ
కుజములు చెల్లంగ । సుజనుల వీడంగ
వలసినదేనాని, । వాలినావొ
యోచనతోచక । నీచమూకల్గోక
మనసొప్పకను, మరి । మానినావొ
ఆకలిమంటల, । బ్లాకుమార్కెట్టుల
బాధలు, గనగను । బారినావొ

తే॥ నీదు చేష్టలు దలపగ । నేరితరము
సాధు జన, మునిగణ, మన । సారవింద
వసిత, సద్గుణాశ్రిత, నుత । వాసుదాన
రమ్యగుణసాంద్ర, చేకోలు । రామచంద్ర।

ఉ॥ కాలము మారిపోయెగద । కామిత, ములేకడు, బల్సిపోయెనో॥
హా! లవలేశమున్, గనగ । హోరలుగూడను తప్పుదారులే॥
కాలుడుగూడ, జూడగను । కావగ కాడుర వానియింటిలో॥
నేలర, జూడరావు, జమ । లేగతినుండిరొ రామచంద్రుడా॥

ఉ॥ పాలన సేయగావలెను
ప్రస్తుత జీవుల బాధదీర్పగా
జాలము చాలఁ జేసితివి
చావులు, ఘోషలు, మెండులయ్యెగా
లీలలు జూడగన్ మదిని
లోలిత నందితి వంచుదూరగా
నేలను జాగుసేయవలె
నిప్పిత నాంధ్ర నోసంగుమా! ప్రభూ॥


